
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 126
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 23-11-2023



మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం
పిలిచింది!
పదండి ముందుకు,
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!
...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా




తెలంగాణ ముఖ్యమంత్రి ప్రసంగం చేసేటప్పుడు
ఎమ్మెల్యే అభ్యర్థులను చూడాలి
చేతులు జోడించి ప్రజలకు దండం పెట్టే
సీన్ చాలా ముచ్చటేస్తుంది...

అధికారం చేజిక్కాక
సంస్కారం లేకుండా ప్రవర్తించే అధికారం దక్కిన
ఎమ్మెల్యేలను చూస్తే ఒళ్ళు మండుతుంది...

ఎందుకంటే ప్రజలు తమకోసం
పనిచేసే వారిని ఎంచుకున్నారు అని మరిచిపోయి..

అధికారం వచ్చింది.. ఏం దోచుకుందాం..
ఏం దాచుకుందాం అనే వాటి మీదనే
దృష్టి పెడతార అబ్బా....

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889




# కొడంగల్ 100 శాతం అభివృద్ధి చేస్తా

జయభేరి, మహబూబ్ నగర్, నవంబర్ 22:

కొడంగల్ నియోజక వర్గం కోస్గి ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యులు కేశవరావు, కోస్గి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే ఆగం చేసే వారు వస్తారని ఆరోపించారు. ప్రజల మధ్యన ఉండే వారికి ఓటు వేస్తే కొడంగల్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పార్టీల దృక్పథాన్ని చూడాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమని సీఎం

# కేసీఆర్ రాసిపెట్టుకో..




## కాంగ్రెస్ కు 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదు

**మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది.. పోడు భూముల సమస్య తీరలేదు.. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి**

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో





# ఇక వారం రోజులే హోరెత్తుతున్న ప్రచారం

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 22 :

తెలంగాణ ఎన్నికల పోలింగ్ దగ్గర పడింది. మరో వారం రోజుల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచారాన్ని మరింత హోరెత్తిం చేందుకు పార్టీలు, పార్టీల అగ్రనేతలు సంసిద్ధమవుతున్నారు. ఊరూవాడా చుట్టేసి ఓటర్ల మదిలో ముద్రపడేలా చూసుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్లాన్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సర్వే రిపోర్టులు తెప్పించుకొని వీక్గా ఉన్న ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. నేతలకు ఫోన్లు చేసి ఉన్న సమస్యలు తెలియజేస్తూ కేడర్ను కలుపుకు వెళ్లాలని సూచనలు చేస్తున్నారు. ఎన్నికల ప్రస్తావన వచ్చినప్పటి నుంచి దూసుకెళ్తున్న



## మన బస్తి.. మన బిఎల్ఆర్


2 లో

# బర్రెలక్క కు జేడీ సపోర్ట్



జయభేరి, హైదరాబాద్, నవంబర్ 23 :

బర్రెలక్క ఈ పేరు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో కొత్తగా.. పెద్దగా వినిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ హేమాహేమీలు రకరకాల పార్టీల నుంచి బరిలో దిగుతున్నారు. ఇదే క్రమంలో స్వతంత్ర అభ్యర్థులు కూడా రాజకీయ నాయకులను ఢీ కొట్టేందుకు ప్రచారంలో వేగం పెంచారు. నామినేషన్ మొదలు ప్రచారం వరకూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా బర్రెలక్క రంగంలో దిగారు. ఈమె పేరు శిరీష. సామాజిక మాధ్యమాల్లో మంచి ఆదరణ కలిగిన యువ మహిళ. ఇక్కడి వరకూ చూసేందుకు బాగానే ఉంది. అయితే నిన్న మన్నటి వరకూ ఒక పార్టీ నాయకులు అంటే మరొకరికి పడరేమో అని అనుకునేవాళ్ళు. కానీ తమకు ఎవరు అడ్డొచ్చినా అడ్డం తొలగించుకుంటాం అనే విధంగా మారిపోయాయి నేటి రాజకీయాలు. గెలుపు కోసం ఎంతటి నీచానికైనా ఒడిగడతారనేందుకు అద్దం పడుతోంది ఈ సంఘటన.కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్ద కొత్తపల్లి మండలం వెనచర్లలో ఈమె ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. శిరీషతో పాటూ ఆమె సోదరుడు కూడా ఉన్నాడు. ఇంటింటికి వెళ్లి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని దుండగులు ఆమె సోదరుడిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన సామాన్యుల మొదలు సెలబ్రిటీల వరకూ అందరినీ ఆలోచింపజేసింది. అందుకే ఆమెకు పెద్ద ఎత్తున మద్దతుగా నిలిచారు. మన్న మాజీ మంత్రి ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటిస్తే.. నేడు సీబీఐ ఈడీగా పనిచేసి పదవీవిరమణ పొందిన జేడీ లక్ష్మీ నారాయణ స్పందించారు. శిరీష సోదరుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా (ట్విట్టర్) ఆమెకు, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని తెలంగాణ డీజీపీ, ఎన్నికల కమిషన్, సీఈవోను కోరుతూ ట్యాగ్ చేశారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.




# నిర్మల ప్రచారంతో మళ్లీ రచ్చ




# తెలంగాణ రాష్ట్రం లో బహుజన రాజ్యం వస్తుంది




## రెండెంకల నుంచి సున్నా

5 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## కేసీఆర్ రాసిపెట్టుకో..

సీఎం కేసీఆర్ రాసిపెట్టుకో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు దర్పల్లిలో రేవంత్రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్రెడ్డి మాట్లాడుతూ...''డిసెంబర్ 3వ తేదీన లెక్క చూసుకో కేసీఆర్.. 80 కంటే ఒక్కటి తక్కువున్నా ఏ చర్యకైనా సిద్ధం. కేసీఆర్కు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఇక్కడ పోడు భూముల సమస్య తీరలేదు. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తీరుస్తానని పదేళ్లయినా తెరువలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడించారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేసి వారి హక్కులను కాలరాశారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు రారు.ఎర్రజొన్న రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయలేదు. పసుపు బోర్డు తెస్తానన్న గుండోడు ఎక్కడికో పోయిండు. నేను పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాంత యువకులు నన్ను ఇక్కడి నుంచి పోటీ చేయమని అడిగారు. అధిష్ఠానం నన్ను కామారెడ్డిలో పోటీ చేయమని ఆదేశించింది'' అని రేవంత్రెడ్డి తెలిపారు.

మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది. ''ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎవరు గెలుస్తారో రాష్ట్ర ప్రభుత్వం అదే వస్తుంది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది. మీరు కట్టిన ప్రాజెక్టులు చూపించి బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి. మేము కట్టిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు చూపించి ఓట్లు అడుగుతాం. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్ల రాజ్యం. బీఆర్ఎస్ అంటే దొరల రాజ్యం, దొంగల రాజ్యం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ ఊహాలోకంలో ఉంచారు. ఆయన మాత్రం 150 రూముల బంగ్లా కట్టుకున్నాడు. బోధన్ ఏసీపీకి చెప్తున్నా.. నీ నౌకరి నువ్వు చెయి.. బీఆర్ఎస్ కార్యకర్తలాగా చేయకు.. డిసెంబర్ 3వ తేదీ తర్వాత ఏమైతదో చూడు కేసీఆర్'' అని రేవంత్రెడ్డి సవాల్ విసిరారు.



## కొడంగల్ 100 శాతం అభివృద్ధి చేస్తా

కేసీఆర్ పేర్కొన్నారు. 15 సంవత్సరాలు పోరాడి టీఆర్ఎస్ తెలంగాణ సాధించిందని సీఎం కేసీఆర్ అన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ఒకప్పుడు కొడంగలం వర్షం మీద ఆధారపడి ఉండేది.. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితుల్లేవన్నారు. మరోవైపు.. రెండు వేల పెన్షన్ ను ఐదు వేలు చేస్తామన్నారు. అంతేకాకుండా.. 24 గంటలు కరెంటు ఇస్తున్నామని తెలిపారు. కాగా.. రైతుబంధు పుట్టించిందే కేసీఆర్, బీఆర్ఎస్ అని అన్నారు. రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలను ఇస్తున్నామని తెలిపారు. మరోవైపు.. రైతు బంధుకు డబ్బులు ఇచ్చి కేసీఆర్ దుబారా చేస్తున్నాడు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నాడు. 24 గంటల కరెంట్ వేస్ట్.. మూడు గంటల కరెంట్ చాలు అని.. రైతు 10 HP మోటార్ పెట్టుకోవాలి అని రేవంత్ రెడ్డి అంటున్నాడని చెప్పుకొచ్చారు. 10 HP మోటార్ లు పెట్టాలి అంటే 50 వేల కోట్లు కావాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.రేవంత్ పెద్ద భుకబ్జాదారుడు అని కేసీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణి తీసేస్తాము అంటున్నారని.. భూమాత అని పేరు పెడతాము అంటున్నారని తెలిపారు. ధరణి తీసేస్తే రైతు బంధు ఎలా వస్తదని ప్రశ్నించారు. వీఆర్ఏ, వీఆర్ఓలను తీసుకొస్తామని అంటున్నారు.. అది మనకు అవసరమా అని కేసీఆర్ అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఒక్క పని చేయలేదని చెప్పారు. పని చేసే నరేందర్ రెడ్డి కావాలా.. ఫాలుతు మాటలు మాట్లాడే రేవంత్ కావాలా అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను కొనడానికి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా దొరికిన వ్యక్తి అది తనకు మెడల్ అంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ లో 15 మంది మోపయిర్రు.. నేను సీఎం అంటే నేను సీఎం అంటున్నారని చెప్పారు. నరేందర్ రెడ్డిని గెలిపియండి, ఆయనకు ప్రమోషన్ వస్తదని కేసీఆర్ అన్నారు.ఇంతకు ముందు మంచి నీటికి గోస ఉండేది, కానీ నేడు అది లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. కంటి వెలుగు అనేది దేశంలో ఎవరైనా చేశారా... మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డిని కామారెడ్డిలో అంగి ఊడేదాక కొడతారు.. కొడంగల్ లో లాగు ఊడే దాక కొట్టండని విమర్శనాస్త్రాలు సంధించారు. కొడంగల్ కు ఒకరోజు వచ్చి రోజంతా ఉంటా.. ఎన్ని కోట్లు అడిగినా నిధులు ఇస్తానని తెలిపారు.. కొడంగల్ అభివృద్ధి బాధ్యత తనది అని సీఎం కేసీఆర్ అన్నారు. ఏడాది లోపల పాలమూరు రంగారెడ్డి ద్వారా నీరు అందుతదని చెప్పారు.

## ఇక వారం రోజులే హోరెత్తుతున్న ప్రచారం

బీఆర్ఎస్... ప్రచారంలో కూడా అదే స్పీడ్ కొనసాగిస్తోంది. ప్రత్యర్థులకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదన్న ఆలోచనతో అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలడం లేదు. కచ్చితంగా హ్యాట్రిక్ సాధిస్తామని చెబుతున్న సీఎం కేసీఆర్.. ఎక్కడా అలసత్వం లేకుండా అందర్నీ పరుగులు పెట్టిస్తున్నారు. ప్రతి నిత్యం ప్రచార సభల్లో పాల్గొంటూ కాంగ్రెస్ను టార్గెట్ చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారం రోజులే గడువు ఉన్నందున కేసీఆర్ తన ప్రచారాన్ని మరింత వేగం పెంచబోతున్నారు. ఇప్పటికే 70కిపైగా నియోజకవర్గాల్లో ప్రచారం చేసిన ఆయన...ప్రచార గడువు ముగిసేలోపు వంద నియోజకవర్గాలను చుట్టేయాలని ఆలోచనలో ఉన్నారు. ఓవైపు కేసీఆర్ ప్రచారం హోరెత్తిస్తుంటే మరోవైపు హరీష్, కేటీఆర్ కూడా రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. మండల స్థాయిలో ప్రచారం చేస్తూ పదేళ్లు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తున్నారు. మిగతా మంత్రులు, ఇతర నేతలు తమ తమ నియోజకవర్గాలకే పరిమితమైన గెలుపు తలుపు తట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కూడా అధికార పార్టీకి దీటుగా ప్రచారంలో మునిగిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చుట్టేస్తున్న రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, పడుతున్న ఇబ్బందులు వివరిస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే తీసుకోబోయే పథకాలతోపాటు మేనిఫెస్టో ప్రజలకు తెలియజేస్తూ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రేవంత్ రెడ్డికి సపోర్ట్గా కాంగ్రెస్ అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. వారితోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఫేమస్ లీడర్లు కూడా తెలంగాణలో ఓ లుక్ వేస్తున్నారు. వచ్చే వారం రోజుల పాటు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా ఇతర నేతలంతా వచ్చి తెలంగాణలో ప్రచారం చేయనున్నారు. తమ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఊరూవాడా తెరగనున్నారు. తెలంగాణ పార్టీలో సీనియర్లు కూడా విభేదాల సంగతి పక్కన పెట్టి తమ నియోజకవర్గంలో విజయం కోసం మాత్రమే శ్రమిస్తున్నారు. వాళ్లెవరు కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయడంలేదు. స్టార్ క్యాంపెయినర్స్గా ఉన్న వాళ్లు కూడా తమ నియోజకవర్గానికో తమ జిల్లాకో పరిమితమై ప్రచారం చేస్తున్నారు. బీజేపీలో కూడా ప్రచారం హోరెత్తుతోంది. ఇన్నాళ్లు సైలెంట్గా ఉన్న కాషాయం దళం ఈ మధ్య కాలంలోనే క్యాంపెయిన్ స్పీడ్ పెంచారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల ముగ్గురు కూడా రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. తమకు కీలకమైన ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం శ్రమిస్తున్నారు. వారికి తోడుగా కేంద్రమంత్రులు, ఢిల్లీ నుంచి అగ్రనేతలు వచ్చి అడపాదడపా ప్రచారం చేస్తున్నారు. ఈ వారంలోనే మోదీ, అమిత్షా మరోసారి ప్రచారం చేయనున్నారు. మిగతా రాష్ట్రాల్లో కూడా ఎన్నికలు ఉన్నందున తెలంగాణతో పోలిస్తే ఆయా రాష్ట్రాలపై వారి ఫోకస్ ఎక్కువగా ఉంది. బీజేపీతో కలిసి పోటీ చేస్తున్న పవన్ కల్యాణ్ ప్రచారం నేటి నుంచి మొదలు కానుంది. పవన్ కల్యాణ్తో ప్రచారం తమ పార్టీకి లాభిస్తుందని బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఈ వారంలో రోజుల పాటు వివిధ నియోజవర్గాల్లో జనసేన ప్రచారం చేయనున్నారు. జనసేన పోటీ చేసే 8 నియోజకవర్గాలకే ఆయన ప్రచారం పరిమితం అవుతుంది. ఆయనతోపాటు ఎవరెవరు ప్రచారంలో పాల్గొంటారనేది మాత్రం క్లారిటీ లేదు. ఆఫ్లైన్ ప్రచారంలో ఇలా ఉంటే ఆన్లైన్ ప్రచారంలో ఎవరూ తగ్గడం లేదు. ఒకరికి మించి మరొకరు సోషల్ మీడియాలో దుమ్ము రేపుతున్నారు. పార్టీలతోపాటు నాయకులంతా ఎవరికి వారుగా టీంలను ఏర్పాటు చేసుకొని సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకుంటున్నారు. ఇన్ఫ్లూయెన్సర్లతో ప్రత్యేక ఇంటర్వ్యూలు, సమాన్య ప్రజల పేరుతో ప్రత్యేక ముఖాముఖీలు అంటూ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# ఒక్క ఛాన్స్ ఎవరికి ఇద్దాం..!?

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు సార్వత్రిక ఎన్నికల్లో ఎవరికి ఒక్క ఛాన్స్ ఇవ్వాలి అని ప్రజలు అయోమయంలో పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ కి ఒక ఛాన్స్ ఇవ్వాలని అధికార ప్రభుత్వానికి మరొక చాన్స్ వాళ్ళ డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపికి ఛాన్స్ ఇవ్వాలా అనే అంశాలపై జయభేరి సమగ్ర విశ్లేషణ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్...**




జయభేరి, హైదరాబాద్ :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదు నగరం అంత అభివృద్ధి చెందలేదనేది అధికార పార్టీ ఆరోపణ.. ఒకప్పుడు హైదరాబాదులో నీటి గురించి ధర్నాలు రాస్తారోకాలు చేయడం ఇంతకుముందు హైదరాబాదులో ఫ్లైఓవర్లు లేకపోవడం ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం గృహ వ్యాపార సముదాయాల్లో విద్యుత్తు నిరంతర సర్దుబాటు తదితర విషయాల్లో అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింట ముందు ఉంది అనేది ఆ పార్టీ నేతల జవాబు... ఇక కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారాన్ని కోల్పోయి ఇరు రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ ఉనికిని కోల్పోతున్న తరుణంలో కర్ణాటక ఎలక్షన్ పుణ్యమా అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాగైనా సరే పక్క రాష్ట్రాలు తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని శ్రీమతి సోనియా గాంధీకి అంది ఇవ్వాలని ఉత్సాహంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అత్యంత ఉత్సాహంతో ముందుకు నడుస్తోంది... ఇక బిజెపి పార్టీ ఈసారి ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ ముఖ్యమంత్రి అవినీతి అక్రమాలను బయటికి తీసి అవినీతి సొమ్ముతో తెలంగాణను అభివృద్ధి చేస్తామని చెప్పడం ప్రస్తుతం బిజెపి చేస్తున్న ప్రయత్నం..

**ఇక్కడ మనం ఒక్కసారి ఆలోచన చేయాలి... ప్రస్తుతానికి తెలంగాణ రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో కరువు వలసలు తగ్గాయి ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుంది ఉచిత పథకాలు ఎన్నో ఇస్తున్నాం అని చెప్పుకునే అధికార ప్రభుత్వానికి ఒక విన్నపం... రాష్ట్ర సాధించుకున్న పది సంవత్సరాలలో ఉద్యోగ నోటిఫికేషన్ లేకపోవడం ప్రతిభివృద్ధిలో అవినీతిపాళ్లే ఎక్కువగా ఉండడం చెరువులు కబ్జాలు ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు భూకబ్జాలు వారి ధన దాహానికి తెలంగాణ పూర్తిగా తాకట్టు పెట్టబడింది అనేది కాంగ్రెస్ పార్టీల ఆరోపణ ఉపాధి అవకాశాలు లభించని విద్యార్థి గళాల నిరసనలు జోరుగా తెలంగాణ రాష్ట్రంలో సెగలు రేపుతున్నాయి... ఈ సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విద్య వైద్యాన్ని ఉపాధి అవకాశాలను మరిచిపోయింది అందుకే నేటి సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగ యువత రాజకీయాల్లో నామినేషన్ వేయడం జరుగుతోంది ఇది మనందరికీ తెలిసిందే...**

ఇక కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు వచ్చింది.. ఈ 6 గ్యారంటీల అమలు కోసం బడ్జెట్ లు ఎక్కడి నుంచి తీసుకువస్తారు అన్న ప్రశ్నకు అవినీతి సొమ్ముతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి ఆక్రమణలతోనే భే షరతుగా తెలంగాణ సంపదను తెలంగాణ ప్రజలకే పంచుతామని చెప్పడం కాంగ్రెస్ ఒక అడుగు ముందుకు వేసినట్టే అయినా... గతం 60 సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో చేసిన ఆ తప్పిదాలే నేటికీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతున్నాయి... ఇక బిజెపి పార్టీ కేంద్రంలో పెత్తనం చెలాయిస్తూ ఆయా రాష్ట్రాల గవర్నర్ల వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిన ఘనత బిజెపికి దక్కుతుంది... తమ మేనిఫెస్టోలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం ఎలాగైనా తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టడానికి సాక్షిభూతంగా నిలుస్తుంది... బిజెపి కేంద్రంలో గతంలో 2018లో అధికారం రాక మునుపు తమ మేనిఫెస్టోలో జన్ దన్ యోజన పథకం ద్వార ఇతర దేశాలకు వెళ్లిన మన దేశం యొక్క నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు వారు ఎకౌంట్లో డబ్బులు వేస్తామని చెప్పిన సంగతి పూర్తిగా బిజెపి మరిచిపోయింది... కేవలం రోడ్డు రవాణా సౌకర్యాన్ని బేశుగ్గా చేసిన తెలంగాణ రాష్ట్రంలో కరుణ సమయంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే సహాయ సహకారాలు అందించింది...

**ఈ విషయాన్ని పక్కన పెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు మమ్మల్ని గెలిపిస్తే ఒక్క ఛాన్స్ ఇస్తే అధికారంలో మేమే ఉన్నాం కాబట్టి వచ్చే ఏడాది నుంచి సన్న బియ్యం అందిస్తామని చెప్పడం తెలంగాణ ప్రజల్ని బిచ్చగాళ్లను చేయడం కాదా!? తెలంగాణ రాష్ట్రం ఏర్పరచుకున్న తర్వాత వరి సాగు ఎక్కువగా అయిందని చెబుతున్న మన ముఖ్యమంత్రి గారేషన్లో సన్నబియ్యాన్ని ఎరచూపడం దేనికి సంకేతం!? బిజెపి పార్టీ కేంద్రంలో పెత్తనం చెలాయిస్తూ లిక్కర్ కేసులో కవితను అరెస్టు చేయకపోవడం బీజేపీని రాష్ట్రంలో ఉర్రూతలూగించిన బండి సంజయ్ ని కాదని పక్కనపెట్టి కిషన్ రెడ్డికి అవకాశం కల్పించడం బిజెపి చేసిన రెండవ తప్పుగా తెలంగాణలో బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్న మాట....కొల్లగొట్టే కార్పొరేట్ వ్యవస్థలను పెంచి పోషించలేదా!? భారతదేశ సొమ్మును మెక్కి ఇతర దేశాల్లో బ్యాంకుల్లో దాచిపెట్టి ఇవ్వాలా కార్పొరేట్ వ్యవస్థ తోనే భారతదేశాన్ని నడిపించడం లేదా అంటే బిజెపి ఏం సమాధానం చెబుతుంది?**

**డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ఏకైక ఉద్దేశంతోటే తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం అందుకు ఆటలో అరటి పండుగా ప్రతి వారిని వాడుకోవడం బిజెపికి అలవాటు అయిపోతుంది... దేశ రాజకీయాల్లో మోడీ నిజాన్ని పూర్తిగా దేశం మొత్తం జపించేలా మోడీ రాజకీయం రోజురోజు గ్రాఫ్ పడిపోతున్న కచ్చితంగా మూడవసారి మేమే వస్తానని చెప్పడం అది తెలంగాణలో ఇది సాధ్యమా!?**

ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే ఒక్క ఛాన్స్ తెలంగాణ దొరల గడీలను బద్దలు కొడతాం అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన సమయంలో పూర్తిగా అధికారాలను కొన్నింటిని విడిచిపెట్టి అసంబద్ధంగా రాష్ట్రాన్ని విభజించడం వల్ల అటు ఆంధ్రప్రదేశ్లో ఇటు తెలంగాణలో తమ ఉనికిని కోల్పోయింది.. అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ సారధి వెంట నడవడానికి ఎన్నడూ మంత్రి పదవి చోటు దక్కని టిడిపి నేతలు అంతా ఆనాటి టిఆర్ఎస్ లో చేరలేదా!? నేటికీ కాంగ్రెస్ పరిస్థితి అయోమయంగా కనిపిస్తూనే ఉంది... కాంగ్రెస్ పార్టీ జెండా మీద గెలిచి బీఆర్ఎస్ లోకి వెళుతున్న నేతలు అటు బీజేపీలోకి వెళుతున్న నేతలను ఏమనాలి? ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ కత్తి మీద స్వాముల మారుతున్న నేపథ్యంలో అధికార పార్టీకే అవకాశం కల్పిస్తున్నట్లుగా నేటి పరిస్థితులను చూస్తే సామాన్య జనానికి ఏం చేయాలో పాలు పోవడం లేదు... బిజెపి ఎత్తులు జిత్తులు తెలంగాణలో ఎన్నటికీ ఫలించవు... తెలంగాణలో తెలంగాణ సెంటిమెంటు ఆత్మగౌరవ పోరాట నినాదం ఎన్నటికీ మాసిపోదు... బానిస బతుకుల కింద బతుకును వెల్లదీసి పొడిచే పొద్దు మీద నడిచే యువతరం తమ ప్రాణాలను సైతం బలి పెట్టి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకుంటే ఈనాటి వరకు అన్ని రాజకీయ పార్టీలు యువతని టార్గెట్ చేస్తూ వారిని రాజకీయ పావు లుగా మలుస్తూ పబ్బం గడుపుతూ ఓట్లు రాబట్టుకుంటూనే ఉంది... ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో ఈసారైనా జెండాను ఎగరేయాలి అనే ఉద్దేశంతో విశ్వ ప్రయత్నాలు చేస్తున్న ఆత్మ గౌరవ నినాదం సెంటిమెంటుతో తెలంగాణలో మళ్లీ బీహార్ ఎస్ పార్టీ రాబోతుందని సంకేతాలు ని స్పష్టంగా కనిపిస్తున్నాయి.... ఒక్క ఛాన్స్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో సోషల్ మీడియాలో ప్రచారంలో ముందుకు దూసుకుపోయిన ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల మీదనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి...

**ఎందుకంటే అధికార పార్టీలో ఎమ్మెల్యే టికెట్ దొరకకపోవడం అలిగి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి అక్కడ టికెట్ సంపాదించుకోవడం దీని వెనక కేసీఆర్ హస్తం ఉందని చెప్పకనే చెబుతున్నట్లుగా ప్రజలకు అర్థమయిపోతుంది... పది సంవత్సరాలు కాంగ్రెస్ ను గుండెలకు హద్దుకొని పార్టీని జెండాను బతికించుకున్న కాంగ్రెస్ నేతలు వారికి టికెట్ రాకపోవడం పూర్తిగా అటు బి ఆర్ ఎస్ కే ఓటు వేసే అవకాశం కనిపిస్తుండడం మళ్ళీ అధికార పార్టీ అధికారంలోకి రావడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి....**

బిజెపి పార్టీ అందరిని కలుపుకుపోయే పార్టీ అన్ని కులాలను కలుపుకుపోయే పార్టీ అని చెబుతున్న వారిచ్చే నినాదాలు అవి ప్రజలను అంతగా జీర్ణించుకోలేకపోతున్నాయి తెలంగాణ గల్లీలో ఎన్నికలు జరుగుతుంటే బిజెపి ఇక్కడికి వచ్చి వందేమాతరం జై భరతమాత జైశ్రీరామ్ లాంటి నినాదాలతో తెలంగాణ ప్రజలకు ఏం నేర్పుతుంది!? దేశ సమగ్రతకు వందేమాతరానికి ఆధ్యాత్మికతకు ఎన్నికల కు సంబంధమే లేదు.. సంబంధం లేని దేశ సెంటిమెంటును పౌరసత్వాన్ని వాడుకొని తెలంగాణలో ప్రతి గల్లీలు బిజెపి జెండాను ఎగరవేయాలని ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నటికీ ఫలించదు... వస్తే ఎన్నికల్లో కాంగ్రెస్ అయినా రావాలి మల్లొక ఛాన్స్ అధికార పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టే ప్రయత్నంలో ఉన్నారు... ఏది ఏమైనా ఒక్క ఛాన్స్ అని వస్తున్న ముక్కోనపు రాజకీయ సమరంలో ప్రజలు ఒక్క ఛాన్స్ ఎవరికి ఇస్తారో వెయిట్ అండ్ సీ...



...కడారి శ్రీనివాస్
రాజకీయ విశ్లేషకులు

# నిర్మల ప్రచారంతో మళ్లీ రచ్చ

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 23 :

తెలంగాణ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతల పర్యటనలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. ఈ తరుణంలో బీజేపీ నేతల చేస్తోన్న వ్యాఖ్యలు బీఆర్ఎస్ నెత్తిమీద పాలు పోసేలా ఉన్నాయా.. ఎన్నికల ప్రచారంలో బీజేపీ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ను కార్నర్ చేస్తోందా.. కారు సాఫీగా సాగేందుకు సరి కొత్త వ్యూహం తెలంగాణలో అమలవుతుందా..నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు ఈ ఎన్నికల యుద్ధంలో ఓ కొత్త ఆయుధాన్ని ఇచ్చినట్లైంది. మొన్నటి వరకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య కరెంట్ వార్ జరుగుతోంది. రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే చాలు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారంటూ బీఆర్ఎస్ నేతలు ప్రతీ ఎన్నికల సభలో ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ కు అధికారం వస్తే తెలంగాణలో రైతులకు విద్యుత్ కోత లేనని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, ఆ పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్ రావు, కవితలు ప్రచారం చేస్తున్నారు. రైతులే లక్ష్యంగా గులాబీ నేతలు ప్రతీ చోట ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారు. దీన్ని తిప్పికొడుతూ రేవంత్ రెడ్డి 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తున్నారో నిరూపించండి అంటూ ప్రతి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చత్తీస్ ఘడ్ నుండి విద్యుత్ కొనుగోలు చేయడమే కాకుండా యూనిట్ విద్యుత్ ను అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు. అసలు ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పథకం అంటూ చెప్పుకొస్తున్నారు. ఇలా రెండు పార్టీల మధ్య ఉచిత విద్యుత్ అంశం పై వాదోపవాదాలు సాగుతుండగా మధ్యలో బీజేపీ ఈ వాగ్వాదంలోకి ఎంటరయింది. బీజేపీ అభ్యర్థుల ప్రచారం కోసం తెలంగాణకు వచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బావులకాడ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టనందుకే అదనపు రుణాలు ఇవ్వలేదని ఇతర రాష్ట్రాలు మోటార్లకు మీటర్లు పెట్టినందుకే తెలంగాణా కన్నా ఎక్కువ రుణ మొత్తం ఇవ్వడం జరిగిందని క్లారిటీ ఇచ్చారు. గతంలో ఇదే అంశాన్ని సీఎం కేసీఆర్ ప్రస్తావిస్తూ.. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, 25 వేల కోట్ల రూపాయల రుణాలు మీటర్లు పెట్టలేదన్న కారణంతో ఇవ్వకుండా తొక్కిపట్టిందని చెప్పుకుంటూ వచ్చారు. నిన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ నేతల వాదన నిజమేనని స్టాంప్ వేసినట్లయింది. నిర్మాలా సీతారామన్ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటల్లోనే మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సహా గులాబీ నేతలంతా ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఉచిత విద్యుత్ ఛాంపియన్ గులాబీ పార్టీయేనని, ఏ మాత్రం కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తే రైతులకు ఆత్మహత్యాసదృశ్యమవుతుందని ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి దాకా విద్యుత్ అంశం బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా ఉంటే, ఇప్పుడు అది బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ గా మారింది. అయితే ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు మద్ధతు పలికేందుకు వ్యూహాత్మకంగా బీజేపీ చేసినట్లు హస్తం నేతలు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల మనసులు తమ నుండి మళ్లించి, సెంటిమెంట్ రగిల్చి కారు పార్టీకి మేలు చేసేందుకే అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కేవలం కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ దాడులు ఇందులో భాగమేనని తమ పార్టీ అభ్యర్థులను మానసికంగా, ఆర్థికంగా దిగ్భంధించే వ్యూహంతో బీజేపీ కదులుతూ..బీఆర్ఎస్ కు మార్గనిర్దేశనం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు నైతిక మద్ధతు ఇచ్చేలా ఉన్నాయని, ఇది కారు స్పీడుకు దోహదం చేస్తాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇదంతా ఎన్నికల యుద్ధంలో ఓటర్లను ప్రభావితం చేసే మైండ్ గేమన్నది మాత్రం సుస్పష్టం

# వడ్డెర సంక్షేమ సంఘంకు బిఎల్ఆర్ భరోసా



✍ జయభేరి, కాప్రా :

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలర్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర సంక్షేమ సంఘం. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఅర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర సంఘం వారు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తమ వడ్డెర సంఘానికి సంక్షేమ సంఘం భవనం లేదని ఈ సమస్య వల్ల తమకు సంఘ సమావేశాలకు ఇబ్బందీ



ఉన్నందున కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన సహాయం కోరగా దానికి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. తమకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, BLR ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గోళ్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బొదాసు లక్ష్మీనారాయణ, బొదాసు రవి, సంఘం నాయకులు శివరాత్రి రాజయ్య, పల్లపు లింగయ్య, గొల్లేన ఎల్లయ్య, కొమ్మరాజుల రాజు, పల్లపు సంపత్, శివరాత్రి వెంకటయ్య, గుర్రం శంకర్, గోల్లేన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి హస్తం గూటికి..

## - బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కొల్తూరు కుమార్



✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కొల్తూరు కుమార్ బుధవారం రాత్రి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ గుట్ట పైన జరిగిన సమావేశంలో బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు కొల్తూరు కుమార్ తన అనుచరులతో కలిసి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొల్తూరు కుమార్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా మలిపెద్ది మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలుచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నానబోలు రాజశేఖర్ రెడ్డి, ముదిగొండ రమేష్,బండిరాళ్ళ భాస్కర్, పాలడుగు విజయేందర్ రెడ్డి, మనిరాం నాయక్,నాగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, రచ్చ కిషన్ ఏఐఎస్ ఎఫ్ విద్యార్థి నాయకులు పుట్ట లక్ష్మణ్, మైనార్టీ నాయకులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు హాజరయ్యారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్ర 17 డివిజన్ లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల హామీలను ప్రజల వద్దకు చేర్చాలని, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అవినీతి అక్రమాలను నిర్లక్ష్యపు పరిపాలనను ఎండగడుతూ ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశంతో ప్రచారం చేయడం జరిగినది.

✍ జయభేరి, మేడిపల్లి

# పల్టీలు కొట్టిన స్కూల్ ఆటో

✍ జయభేరి, విశాఖపట్టణం, నవంబర్ 23 :

విశాఖలో ఉదయాన్నే ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీ కొట్టింది. ప్రమాదం దృశ్యాలు చాలా హృదయవిదారకంగా ఉన్నాయి. చిన్నారుల రక్తమోడుతూ రోడ్డుపై పడి ఉండటాన్ని చూసిన వారి కళ్లు చెమర్చకమానదు. బేతని స్కూల్ విద్యార్థులు ఈ ఉదయం ఆటోలో స్కూల్ వెళ్తున్న టైంలో ప్రమాదం జరిగింది. సంఘం శరత్ థియేటర్ సమీపంలో స్కూల్ పిల్లలు ప్రయాణిస్తున్న ఆటోను వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. అంతే అటో పల్టీలు కొట్టింది. ఈ దెబ్బకు అటోలో ఉన్న విద్యార్థులు రోడ్డుపై పడిపోయారు. ఆటో నుజ్జు నుజ్జు అయిపోయింది. ఆ ప్రమాదాన్ని చూసిన వారంతా ఘోరం జరిగిపోయిందని అనుకున్నారు. మెరుపు వేగంతో స్పందించిన స్థానికులు ఆటోను లేపి పిల్లలకు సపర్యలు చేశారు. పిల్లలు బోరున ఏడుస్తూ రక్తం కారుతున్న గాయాలతో రోడ్డుపై పడి ఉండటం చూసిన వారి హృదాయాలు చలించిపోయాయి. అటు నుంచి వెళ్తున్న ప్రతి ఒక్కరు ఎవరికి తోచిన విధంగా వారు పిల్లలకు సాయం చేశారు. ఈ ప్రమాదంలో 8 మంది పిల్లలు గాయపడ్డారు.గాయపడ్డ విద్యార్థులను స్థానికంగా ఉండే సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి లారీ డ్రైవర్, క్లీనర్ను అదుపులోకి తీసుకున్నారు. స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఆటోను ఢీ కొట్టిన తర్వాత లారీ డ్రైవర్, క్లీనర్ పారిపోయేందుకు యత్నించారు. వారి స్థానికులు, ఆటో డ్రైవర్లు పట్టుకొని బంధించారు. పోలీసులు వచ్చే వరకు అక్కడే ఉంచి వారికి అప్పగించారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పరుగుపరుగున కొందరు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. మరికొందరు ఆసుపత్రికి చేరుకున్నారు. రక్తపు గాయాలతో పడి ఉన్న తమ చిన్నారులను చూసుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. మధురవాడ, నగరం పాలెం రోడ్డులో కూడా ఓ స్కూల్ ఆటో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన టైంలో ఆటోలో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. పంది అడ్డం రావడంతో దాన్ని తప్పించే క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# మన బస్తీ.. మన బిఎల్ఆర్ సమావేశం

✍ జయభేరి, ఉప్పల్ :

మల్లాపూర్ డివిజన్ బాబా నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బండారి అఖిల్ రెడ్డి హాజరు కావడం జరిగింది. బాబా నగర్ కాలనీ అధ్యక్షులు బి ఎన్ పతి, కార్యదర్శి తాపస్ పారిడా ఏర్పాటు చేసిన సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి, బండారి అఖిల్ రెడ్డి అంజి సంతోష్ పాల్గొని వారి మద్దతు కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన బాబా నగర్ కాలనీ సభ్యులు తమ పూర్తి మద్దతు ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందని తెలియజేశారు. సమావేశాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బాబా నగర్ కాలనీ , సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గడిచిన 9 ఏళ్లలో



తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి పథంలో నిలిచింది అన్నది అందరికీ తెలిసిన విషయమన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా నగర్ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ పాలన ను తరిమి కొట్టాలి

## ప్రజల హృదయాలను తాకిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు శేరి సవితా రెడ్డి

✍ జయభేరి, మేడిపల్లి :

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల హృదయాలను తాకిందని, తప్పకుండా ప్రజలందరూ మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు శేరి సవితారెడ్డి మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కు రెండుసార్లు అధికారం ఇస్తే కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, ప్రజలకు ఒరిగిందేమి లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కల్వకుంట్ల, రావు ల కుటుంబాలు, మేడ్చల్ జిల్లాలో చామకూర కుటుంబ పాలన నడుస్తున్నదని, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో కెసిఆర్ ను, మేడ్చల్ లో మంత్రి మల్లారెడ్డి ని ఓడించి ప్రజల సత్తా చాటాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే



ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని అన్నారు. ముక్యంగా 1) మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్ టి సి బస్సులలో ఉచిత ప్రయాణం, నెలకు 2500 రూపాయలతోపాటు, 500 రూ గ్యాస్ బండ అందిస్తారని అన్నారు. 2) ఇందిరమ్మ ఇండ్ల పథకంలో, ఇండ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు, ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 గజాలు, ఆడపిల్ల పెండ్లికి ఒక లక్ష రూపాయలు, తులం బంగారం. 3) రైతుకు పెట్టుబడి సాయం కింద 15000 రూ, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు 12000రూ, వరి పంటకు క్వింటాల్ కు 500 బోనస్. 4) గృహ జ్యోతి పథకంలో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ప్రభుత్వం అందిస్తుంది. 5) విద్యార్థులకు యువ వికాసం కింద ఐదు లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తారు. 6) చేయూత పథకం ద్వారా నెలకు 4000 పింఛన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా 10 లక్షల భీమా అందిస్తారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ పథకాలన్నీ వందకు వంద శాతం అమలుచేస్తారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మన భవిష్యత్తును మనమే కాపాడుకోవాలని అన్నారు.

# హామీ నాది.. ఓటు మీది..



- సమస్యలకు,అభివృద్ధికి నేను హామీ ఇస్తున్న
- బాండ్ పేపర్ మీద సంతకం
- మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

✍ జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమా రెసిడెన్సీ, అయోధ్య నగర్, కమలా నగర్, క్రాంతి నగర్ కాలనీ, బుద్ధ నగర్, మల్లికార్జున నగర్, రాఘవేంద్ర నగర్ లో ప్రచార కార్యక్రమంలో భాగంగా 400 ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీగా ప్రజాసంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నన్ను గెలిపిస్తే మీ హామీలు సమస్యలు నెరవేర్చి పూచినాది అని హామీ ఇచ్చారు. నాలుగున్నర సంవత్సరాల కావస్తున్న సమస్యలపై మంత్రి మల్లారెడ్డి, వజ్రష్ యాదవ్ లు మాట్లాడలేదని ఎన్నికలు వచ్చేసరికి అది చేస్తాను ఇది చేస్తామని హామీలు ఇచ్చిన ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని మేడ్చల్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.






# కారు జోరు.. ప్రచార హోరు

✍ జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మేడ్చల్ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో గడప గడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ముమ్మర ప్రచారం చేశారు. అనంతరం కౌన్సిలర్ కౌడే మహేష్ మాట్లాడుతూ.. మేడ్చల్ అభివృద్ధికి బాటలు వేసిన మల్లారెడ్డికి ప్రజలు మద్దతుగా తమ ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చా





రు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ బి సి సెల్ ప్రధాన కార్యదర్శి కౌడే వెంకటేష్ కురుమ, 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ, 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, మొలంగిరి విజయ్ కుమార్ చారి, అఖిల్, పెంజర్ల సాయి యాదవ్, పవన్ కుమార్, కుశ్వంత్ సింగ్, శేఖర్ రెడ్డి, ధృవరాజ్ ముదిరాజ్, శివ, బబ్లూ, కౌడే సాయి, చింటు, నాగరాజు, సుప్రీత్, అజయ్, అర్శద్, సాయి, అమీర్, అఖిల్, అన్ను, ఆనంద్ మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు యువకులు

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 22:**

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలకు భారీగా వలసలు పెరుగుతున్నాయని మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం శామీర్ పేట్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫారుక్ మరియు మాజీ ప్రెసిడెంట్ సోనీ ఆధ్వర్యంలో శామీర్ పేట్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకు వస్తాయని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని జోస్యం చెప్పారు. మేడ్చల్ నియోజకవర్గం నుండి చామకూర మల్లారెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ ఉమర్, ఎండి ఇర్ఫాన్, నాయకులు ఇలియాస్, చాంద్ పాషా, అహ్మద్ పాషా, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 22:**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తుందని, కాంగ్రెస్ నాయకులకు,గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కూడా సానుకూలంగా స్పందించి హస్తం గుర్తుకు ఓటు వేసి తోటకూర వజ్రేష్ యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు టేకుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, వేణుగోపాల్ రావ్, రాజేందర్ ప్రసాద్, ఆర్. శ్రీకాంత్ గౌడ్, హరిబాబు గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వేల ప్రలోభాల పర్వం

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 22:**

ఎన్నికల సమయంలో ప్రలోభాల పర్వం జోరందుకుంటుంది. ఎన్నికల కోడ్ తో తమకేం పనంటూ పార్టీల నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా శామిర్ పేట్ మండలం మజీద్ పూర్ గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారం ముగిసిన అనంతరం మండల సర్పంచ్ ల సంఘం ఫోరం అధ్యక్షుడు సరసం మోహన్ రెడ్డి స్థానిక మహిళలకు డబ్బులు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అయితే అధికార పార్టీ నేతలే ఓటర్లకు డబ్బులు పంచుతూ ప్రలోభాలకు తెర లేపడం ఏమిటని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రాణాల మీదికి వచ్చినా ఎన్నికల ప్రచారం

- **తుర్కపల్లి లో బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో బైక్ ఢీ మహిళకు గాయాలు**

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 22:**

శామిర్ పేట్ మండలం తుర్కపల్లి గ్రామంలో విషాదం నెలకొంది బుధవారం సాయంత్రం మంత్రి మల్లారెడ్డి రోడ్ షోలో భాగంగా తుర్కపల్లి గ్రామానికి చెందిన ఊరడి బుచ్చమ్మ ప్రచారానికి వచ్చింది, తరువాత బాలాజీ ఫంక్షన్ హాల్లో రోడ్ షో వచ్చిన కార్యకర్తలకి మహిళలకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు డబ్బులు పంపిణీ చేయడానికి బాలాజీ ఫంక్షన్ లోపలికి పంపించారు, బుచ్చమ్మ డబ్బులు తీసుకొని రోడ్డుపైకి వచ్చి రోడ్డు దాటుతుండగా ఒక బైక్ అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న బుచ్చమ్మను ఢీకొట్టాడు,ఈ ప్రమాదంలో బుచ్చమ్మకు తలకు తీవ్ర గాయాలు తగిలాయి, చెయ్యి కాలు విరిగినట్టు సమాచారం,కాగా మల్లారెడ్డి ఎన్నికల ప్రచారనికి రోడ్ పైకి వచ్చిన మహిళకు రోడ్డు ప్రమాదం జరిగిన స్థానిక నాయకులు పట్టించుకోలేదు, గమనించిన పాదాచార్యులు 108 కి ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు, రాత్రి వేళలో ప్రచారం చేయడం హైవే రోడ్డుపై ఏర్పాటు చేయడంతో వృద్ధులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఏదేమైనా మంత్రి మల్లారెడ్డి ప్రచారం ఒక మహిళ ప్రాణాల మీదికి తెచ్చింది, రోడ్డుపై ప్రచారం చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు, బుచ్చమ్మను అన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

# జిల్లా లో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా చేపడతాం

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 22:**

మేడ్చల్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కు ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఎన్నికల అధికారులకు తెలిపారు బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్, తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.

జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పులను సైతం ఇప్పటికే జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో సగటున 80 శాతం పంపిణీ పూర్తి చేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా ఓటరు ఫోటో గుర్తింపు కార్డులు (ఎపిక్) లను పోస్టల్ శాఖ ద్వారా నేరుగా ఓటర్లకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ. సీ.ఐ.ఎల్ ఇంజినీర్ల బృందాలు జిల్లాకు చేరుకున్నారని తెలిపారు. 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులు కలుపుకుని మొత్తం 1070 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని, ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కల్పించామన్నారు. శిక్షణ కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్ లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈ.సీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ.విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని తెలిపినారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, కృష్ణారెడ్డి, దేవసహాయం, విజయకుమారి , ఖాసీం ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆశతో కాదు ఆశయంతో వస్తున్నా.. ఊపిరి ఉన్నంత వరకు మీతోనే..

**జయభేరి, కీసర :**

కీసర మండలంలోని కీసర, అంకిరెడ్డి పల్లి,వన్నిగూడ, బోగారం, కరీంగూడ, చీర్యాల , గోధుమకుంట, తిమ్మాయిపల్లి , యాదరిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, zp చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి కలిసి పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్.

మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. బోయిన్పల్లి ఆయన వచ్చి ఈడ పెత్తనం చేస్తే నడవదు. మంచి నీరు ఇవ్వనోడు , బస్సు సౌకర్యం పెట్టనోడు ఎందుకు వేయాలి ఓట్లు మల్లారెడ్డికి??? నాతో మేడ్చల్ ప్రజాసైన్యం ఉంది నీతో ఏముందీ డబ్బు తప్పా?? పదవీ ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉన్నా ప్రజల తోనే ఉంటా. స్థానికంగా ఉన్న సమస్యలు అసెంబ్లీలో వినిపించాలంటే నా గళం ఎత్తాలి అంటే ప్రజాస్వామియం గెలవాలి, కాంగ్రెస్ రావాలి, మేడ్చల్ గెలవాలి.

ఈ నేల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతొ గెలిపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమములో కీసర మండల ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, NSUI, మహిళా కాంగ్రెస్, SC సెల్, BC సెల్, మైనారిటీ సెల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం


**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన మల్లారెడ్డి గెలుపు ఖాయమని గుండ్లపోచంపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సొంగరి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం బిఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు వార్డులలో ప్రతిఒక్కరిని కలుస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ.. మల్లారెడ్డి ప్రజా నాయకుడని తను చేసిన అభివృద్ధి తనకు గెలుపిస్తుందన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా సొంత డబ్బులతో గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు, ఆలయాల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు చేసిన నాయకుడు మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కే పట్టం కట్టండి : మల్లారెడ్డి

**జయభేరి, నవంబర్22:-**

పేదల జీవితాల్లో వెలుగులు నింపింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం అలియబాద్, లాల్ గడి మలక్ పేట్, మజీద్ పూర్, యాడారం,బాబాగుడా, పొన్నల్, కొల్తూరు, తుర్కపల్లి, మురహరిపల్లి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షో లలో పాల్గొని ప్రసంగించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిపి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. అంతే కాకుండా మరో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెల 3 వేల రూపాయల పింఛను





అందిస్తామని, ఆసరా పింఛన్లను 5 వేలు, వికలాంగ పింఛన్లు 6 వేలు, రైతు బంధును 16 వేలు, ఆరోగ్య శ్రీ గరిష్ఠ పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామని స్పష్టం చేశారు. ఇక గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయల కే అందిస్తామని హామీ ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందించడంతో పాటు 5 లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామని ప్రకటించారు. మేడ్చల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు . ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని మంత్రి కోరారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జహంగీర్ ,ఎంపీపీ ఎల్లుబాయి బాబు,శామిర్ పేట్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్, సర్పంచులు గుర్క కుమార్ యాదవ్,చిందు వనజ శ్రీనివాస్ రెడ్డి, లలిత రవీందర్, ధార భాస్కర్, ఎంపీటీసీలు రాజీ రెడ్డి, కోదూరి అశోక్, ఏంసివైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**

మంత్రి మల్లారెడ్డి తన సొంత ఆస్తులను పెంచుకోవడాని పెట్టిన శ్రద్ధా మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి పై పెట్టలేదని బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అరికలగూడా, కండ్లకోయ, మైసమ్మగూడ లలో బిజెపి నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం గుండ్లపోచంపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఓటువేసి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. మంత్రి మల్లారెడ్డి భూములు కబ్జాలు చేసి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. మైసమ్మగూడలో కాలేజీలు ఏర్పాటు చేసుకొని కోమటికుంట చెరువు స్థలాన్ని కబ్జా చేసాడన్నారు.

మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధులను కూడా ఖర్చు చేయలేని అసమర్థ మంత్రి మల్లారెడ్డి అని ఐటీ హబ్ పేరు చెప్పి తన భూముల విలువ పెంచుకున్నాడే తప్ప ఐటి పార్క్ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని విమర్శించారు. స్థానిక పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని






చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. కొత్త పెన్షన్లు రేషన్ కార్డుల ఊసేలేదని ఉచిత హామీలతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మబ్బే పెడుతున్నారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడనికే చూస్తుందన్నారు. బిజెపి మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు.

మేడ్చల్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం బిజెపి పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.తనకు మద్దతుగా ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాల్సిందిగా సుదర్శన్ రెడ్డి అభ్యర్దించరు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, కౌన్సిలర్లు అమరం సరస్వతి, సముద్రాల హంసా రాణి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సముద్రాల కృష్ణ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు మహేష్,అర్జున్, బిజెపి నాయకులు కార్యకర్తలు గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- సబ్బండ కులాలు వర్గాలు కేవలం బహుజన రాజ్యాధికారంతో మాత్రమే సాధ్యం.
- అగ్రకుల పెత్తందార్ల చేతిలో బలైతున్న వట్టె జానన్నకు మీరు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాయావతి వినతి.
- దేశంలోని అన్ని నిమ్న వర్గాలకు సామాజిక న్యాయం బీఎస్పీ వల్లనే సాధ్యం
- కెసిఆర్ పాలనలో తెలంగాణలో క్షీణించిన శాంతి భద్రతలు
- వట్టే జానయ్య పై జరిగిన దాడి యాదృచ్ఛికం కాదు... ఆధిపత్య వర్గాలు బీ ఆర్ఎస్, కాంగ్రెస్ జరిపించిన వ్యూహాత్మక దాడి
- లోక్ సభ ఎన్నికల్లో అధిక స్థానాలు సాధిస్తాం-కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తాం
- బీఎస్పీకి రాజ్యాంగమే మేనిఫెస్టో
- మాజీ ముఖ్యమంత్రి, బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి





# తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాం వస్తుంది

- KCR పాలనలో తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి.
- వట్టె జానయ్యా పై జరిగిన దాడి యాదృచ్ఛికం కాదు అది అధిపత్యా వర్గాల బీఆర్ఎస్ కాంగ్రెస్ జరిపించిన వ్యూహాత్మకైనా దాడి.
- ఈ దేశంలో బిజెపి కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలన్నీ కూడా సంపన్న వర్గాల కోసం నడుపుతున్న పార్టీలు.
- రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టుకొని నడుపుతున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ ఒకటి.
- ఇతర పార్టీలు ప్రజలకు మందు డబ్బులు తాయిలాలు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లను పొందుతున్నాయి.
- వి.పి.సింగ్ ప్రభుత్వం మెడలు వంచి బీఎస్పీ పోరాటం చేసి కాంగ్రెస్ వ్యతిరేకించినప్పటికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న సాధించెను.
- త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం సాధిస్తాం అనే నమ్మకం ఉంది.
- మేము తక్కువ చెప్తాం ఎక్కువ పని చేస్తాం.



## సూర్యాపేటలో వట్టే జానయ్య యాదవ్ ని గెలిపించాలి

**- బిఎస్పి చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

వట్టే జానయ్య పై హత్యాయత్నం జరిగిన ఎన్నో మార్లు ఇబ్బందులకు గురైన గడిల దొరలు హత మార్చాలని చూసిన, తను నమ్ముకున్న బడుగు బలహీన వర్గాల ప్రజల వైపే ఉన్నారని ఆయన అన్నారు. సూర్యాపేటలో ఏర్పాటుచేసిన బహుజన రాజ్యాధికార సభలో జానయ్యా ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒట్టే జానయ్య యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్తుందని వారు అన్నారు. ఈ సభకు ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలకు సంబంధించిన బి ఎస్ పి పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# వట్టే జానయ్య యాదవ్ గెలుపు పక్కా

**జయభేరి, సూర్యాపేట :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ మెజార్టీ స్థానాలు సాధించి అధికారం చేపడుతుందని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అవుతారని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సూర్యాపేటలో జరిగిన తెలంగాణ భరోసా సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగా క్షీణించాయని, బీ ఎస్పీ పార్టీ అభ్యర్థి జానయ్య యాదవ్ పై జరిగిన దాడి యాదృచ్ఛికం కాదని, ఒక పథకం ప్రకారం ప్రణాళిక రచించి బీ ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో కుట్రలు పన్ని వ్యూహాత్మకంగా దాడి చేశాయని ఆరోపించారు. తెలంగాణ ఎన్నికలలో బిఎస్పి ఏ పార్టీతోనూ పొత్తులేకుండా ఒంటరిగానే బరిలోకి దిగి రాజ్యాధికారం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బిఎస్పి పార్టీతోనే సామాజికన్యాయం సాధ్యం అని, దళిత, ఆదివాసీ, ముస్లిం, వెనుకబడినవర్గాలు, పేదలు, రైతులు, ఉన్నతవర్గాల్లోని పేదలు, అల్ప సంఖ్యాకవర్గాలన్నీంటికి కూడా బిఎస్పితోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. బహుజన సమాజ్ పార్టీకి రాజ్యాంగమే మేనిఫెస్టో అని స్పష్టం చేశారు. బీఎస్పీ పార్టీ తక్కువ చెప్పి ఎక్కువ పని చేస్తుందని, తెలంగాణలో రాజ్యాధికారం సాధించడం ఖాయమని అన్నారు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి మహిళలకు 33% రిజర్వేషన్లు అందించడంలో తాత్సారం చేశాయని విమర్శించారు. దేశంలో ప్రాంతీయపార్టీలు కూడా బలం పుంజుకుంటున్నాయన్నారు. దేశంలో నిమ్నవర్గాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వర్గాలు వెనుకబడ ఉన్నాయన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహానీయుడు ఈ దేశానికి విలువైన రాజ్యాంగాన్ని అందించారని, నారాయణగురు, సాహుమహారాజ్, జ్యోతిరావ్ పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కాన్షీరాం బహుజన రాజ్యాన్ని ఉత్తరప్రదేశ్ లో అధికారంలోకి తీసుకువచ్చారని, బహుజనవాదాన్ని కాన్షీరాం బాగా ప్రచారం చేశారని చెప్పారు. రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయడంలో కాంగ్రెస్, బిజెపిలు విఫలమయ్యాయని, మండల కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా నాటి ప్రధాని వీ పీ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఓబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందన్నారు. వీ పీ సింగ్ హయాంలోనే బిఎస్ పీ చేసిన పోరాటం ఫలితంగా బిఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, అణచివేత, అక్రమాలు బాగా పెరిగిపోయాయని, అధికారంపై ఉన్న ప్రేమ పేదలపై లేదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా బిఎస్పి బాగా పుంజుకుందన్నారు. ఉత్తర ప్రదేశ్ లో అన్నివర్గాలకు సమన్యాయం అందించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల లక్షలాది మంది పేదలు వివక్ష, అన్యాయాలకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్పికి మంచిఫలితాలు వస్తాయని, ఉన్నత ఉద్యోగాన్ని వదులుకుని వచ్చిన బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ నెల 30న జరుగునున్న ఎన్నికల అనంతరం డిసెంబర్ 3న ఫలితాలు వెలువడగానే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు. ప్రజలు అన్ని పనులు వదులుకుని 30న ఓట్లు తప్పకవేయాలని, బిఎస్పి పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులందరిని గెలిపించాల్సిన బాధ్యత బహుజనులందరిపై ఉందన్నారు. బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మాటతప్పేదిలేదని, మడమ తిప్పేదిలేదని, సంపాదనకు దూరంగా, దోపిడికి గురవుతూ న్యాయం అందనివర్గాలు ఎంఎల్ఎలు, ఎంపీలు కావద్దా అని ప్రశ్నించారు. మోసపూరిత, దుర్మార్గపు దొరల పాలన పోవాలంటే వట్టే జానయ్యయాదవ్ ను బారీ మెజార్టీతో గెలిపించాలని, పోరాటం ఎంతవరకైనా తగ్గేదేలే అని పిలుపునిచ్చారు. బిఎస్పి సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్ మాట్లాడుతూ చావునోట్లో తలపెట్టి వచ్చిన తనను అందరూ ఆదరించి దీవించాలని, తుంగతుర్తి దొరలను ఇక్కడి నుంచి పారదోలాలని, ఎస్సి, ఎ, బిసి, మైనార్టీ వర్గాలన్నీ ఓటు అనే ఆయుధంలో బిసి బిడ్డను అయిన తనను గెలిపించాలని కోరారు. ఇంకా ఈ సభలో బిఎస్పి నాయకులు బద్దం అశోక్రెడ్డి, బాణాల విజయ కుమార్, లింగానాయక్, మాంద్ర మల్లయ్య, మల్లేష్, గండూరి కృపాకర్, మల్లయ్యయాదవ్, రాపోలు నవీన్, ఒట్టె రేణుక, అమృనాయక్, గణేష్, నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన బీ ఎస్పి శ్రేణులు పాల్గొన్నారు. తెలంగాణ భరోసా సభ కు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతంగా పూర్తి కావడంతో రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బిఎస్పి నాయకులు ఉన్నారు.

# జగన్ బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ

**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 22 :**

ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్పై శుక్రవారం విచారణ జరగనుంది. శుక్రవారం జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్పై విచారణ చేపట్టనుంది. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా జగన్ బెయిల్పై ఉన్నారని, ఆయన బెయిల్ను రద్దు చేయాలని పిటిషన్లో కోరారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన రిప్లై ఆధారంగా జగన్ బెయిల్ రద్దు పిటిషన్ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును రఘురామ సుప్రీంలో సవాలు చేశారు.గత విచారణలో ఏపీ సీఎం జగన్ కేసులో విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేసింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఎంపీ రఘురామ కృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. రఘురామ వేసిన బదిలీ పిటిషన్ ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్, ఎం.శ్రీనివాసరెడ్డి, కె.నిత్యానంద రెడ్డి, పి.శరత్ చంద్రారెడ్డి, బీపీ ఆచార్య, యద్దనపూడి విజయలక్ష్మి, పీఎస్ చంద్రమౌళి, జగతి పబ్లికేషన్స్, జనని ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థలకు నోటీసులిచ్చింది. సీఎం జగన్ అక్రమాస్తుల కేసు విచారణ పదేళ్లుగా నత్తనడకన సాగుతోందని, అందుకే మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల ఎంపీ రఘురామ కృష్ణంరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటివరకూ 3,041 సార్లు వాయిదా పడ్డాయి. వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశం సీబీఐలో కనిపించట్లేదు. ప్రధాన నిందితుడు జగన్ కు ఇష్టానుసారంగా వాయిదాలు కోరే స్వేచ్ఛనిచ్చారు. దీని వల్ల కేసు విచారణకు అంతు లేకుండా పోతుంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే కేసు విచారణ ప్రారంభమయ్యే స్థితి కనిపించడం లేదు. అందువల్ల సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి. ఈ కేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలి.' అని రఘురామ పిటిషన్ లో పేర్కొన్నారు. నిజానికి వైసీపీ ఎంపీ అయిన రఘురామ కృష్ణంరాజు ఆ పార్టీకి రెబల్ గా మారారు. సీఎం జగన్, ఏపీ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఆయన్న ఓసారి ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

ఈ క్రమంలో రఘురామ ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో వ్యతిరేకమయ్యారు. ఆయనపై అనర్హత వేటు వేయించడానికి వైసీపీ అధినేత జగన్ చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఆయన పార్టీ ఫిరాయించలేదు. ఈ కారణంగా వేటు పడలేదు. అదే సమయంలో ఆయనపై సస్పెన్షన్ వేటు కూడా వేయలేదు. దీంతో అధికారికంగా వైసీపీ ఎంపీగానే కొనసాగుతున్నారు. సీఎం జగన్ పై గతంలోనూ ఎంపీ రఘురామ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో జగన్ బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో నిందితులైన వారికి వివిధ పదవులు కట్టబెట్టడం, ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నారని ఇందుకు సాక్ష్యాలుగా కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్ ను సీబీఐ కోర్టు కొట్టేయడంతో హైకోర్టును ఆశ్రయించారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# దొర తనంపై నీలిదిక్కారం

## నీలిమయమైన సూర్యాపేట

- జన నీ పులకించిన జననేత
- స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాది బహు జనులు
- జననేత జానన్నకు జై అంటూ జయ కేతనాలు
- మార్మోగిన నీలి రాజ్యాధికార నినాదం
- మా మా బడుగు బిడ్డని 60 వేల మెజార్టీతో గెలిపించుకుంటాం అంటున్న జనం
- బీఎస్పీ నీలి జెండా శ్రేణుల్లో నూతన ఉత్తేజం
- ఎంతకాలం ఈ దొరల పెత్తనం అంటూ" గజ ఘీంకరం"
- జన సందోహంతో నీలిమయంగా మారిన సూర్యాపేట
- రాజ్యాధికార సభకు దండుగా తరలివచ్చిన అభిమానులు.
- బిఎస్పీ కార్యకర్తల్లో నయా జోష్
- అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు... అడ్డంకులు దాటుకుని సభకు వచ్చిన జనం

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట పట్టణంలో బుధవారం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాధికార సభకు నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణంలోని వార్డుల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు అభిమానులు తరలి వచ్చారు. దీంతో సూర్యాపేట పట్టణం నీలిమయంగా మారడంతో బిఎస్పీ పార్టీ జెండాలు రెపరెపలాడాయి. సూర్యాపేట బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ కార్యకర్తల మధ్య అభిమానం చేయగా ప్రాంగణమంతా " జానన్నకు జై.. బీఎస్పీకి జై " అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల ముందే జానన్న విజయం ఖాయమైందని కార్యకర్తలు కేరింతలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహీన్ కుమారి మాయావతి మాట్లాడుతూ వట్టే జానయ్య యాదవ్ పై జరిగిన దాడి యాదృచ్ఛికంగా జరగలేదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వ్యూహాత్మకంగా చేసిన దాడి అని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు సంపన్న వర్గాల కోసం పనిచేస్తున్నాయని, ఒక బిఎస్పి పార్టీ మాత్రమే బహుజన వర్గాల కోసం పనిచేస్తుందని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఎస్పి పార్టీ అధికారంలోకి వస్తుందని బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. సూర్యాపేట అభ్యర్థిగా పోటీ చేసిన వట్టే జానయ్య యాదవ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి జానయ్య ను గెలిపిస్తే బహుజన వర్గాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొండ భీమయ్య, కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ధరావత్ నీలాబాయి లింగా నాయక్, అన్నేపర్తి రాజేష్, సర్పంచులు బోడబట్ల సునీత శ్రీను, కేశ బోయిన మల్లయ్య, ఎంపీటీసీలు ఉప్పుల మల్లయ్య, చెరుకు ఇందిర, బాణాల విజయ్ కుమార్, సుంకరబోయిన రాజు , మాంద్ర మల్లయ్య యాదవ్ , బానోతు అమృనాయక్ , బుడిగ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.








**అడుగడుగున అడ్డుకున్న పోలీసులు**

సూర్యాపేట పట్టణంలో బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాధికార సభకు పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. సభా ప్రాంగణానికి వచ్చే ట్రాక్టర్లు ,ఆటోలను మూడు కిలోమీటర్ల దూరంలోనే ఆపి నడిచి వెళ్లాల్సిందిగా హుకుం జారీ చేశారు. పలువురు ఆటో డ్రైవర్ ల ను సైతం బెదిరింపులకు పాల్పడ్డారు. కార్యకర్తలతో దురుసుగా మాట్లాడుతూ సభాస్థలికి దూరంగా ఉంచే విధంగా ప్రవర్తించారు. సభకు వచ్చిన కార్యకర్తల అభిమానులు పోలీసుల పనితీరుపై విమర్శలు గుప్పించారు. పోలీసుల పనితీరు అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్నట్లు అందరికీ అర్థమయ్యే విధంగా ప్రవర్తించారు.



# వట్టే జానయ్య యాదవ్ కు టిడిపి మద్దతు

- నియోజకవర్గ వ్యాప్తంగా బిఎస్పీకి మద్దతు తెలిపిన టిడిపి శ్రేణులు..
- బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువాలను కప్పకున్న టిడిపి నేతలు..
- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామి రెడ్డి

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ బీఎస్పీ పార్టీకి మద్దతు తెలిపింది. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నాతాల రామిరెడ్డి బిఎస్పి పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాటం చేస్తున్న బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి గెలుపు కోసం ప్రతి టిడిపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికార అహంతో టిఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాలను వంచిస్తుందని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని ఏనుగు గుర్తుకు ఓటు వేసి జానయ్య యాదవ్ ని గెలిపించాలని కోరారు. అనంతరం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడుతున్న మంత్రి జగదీశ్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. గత నాయకుల పాలనలో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు విసిగి విరక్తి చెందారని అన్నారు. రామన్న స్థానిక ఎన్నికల్లో సైతం తెలుగుదేశం పార్టీ బహుజన సమాజ్ పార్టీ సోదర భావంతో ఒకరికి మరొకరం మద్దతు తెలుపుకుంటామని అన్నారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శులు ధరావత్ వెంకన్న నాయక్, సైదమ్మ, సూర్యాపేట టౌన్ అధ్యక్షులు గాజుల వెంకన్న, సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు సొడోజు వీరాచారి, ఆత్మకూరు మండల కార్యదర్శి ఏర్పుల లింగయ్య, చివ్వెంల మండల కార్యదర్శి చిలకమర్రి గోవిందా చారి, పెన్ పహాడ్ మండల కార్యదర్శి జనార్ధన చారి, ఉమ్మడి నల్గొండ జిల్లా పార్లమెంటు యూత్ అధ్యక్షులు పెదపోలు వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# అక్బరుద్దీన్ పై కేసు నమోదు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 23:**

చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదైంది. పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్లోని పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు డీసీపీ రోహిత్ రాజు తెలిపారు. ప్రచార సమయం ముగిసిందని, ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కు మంగళవారం రాత్రి 10 గంటలు దాటిన తరువాత సూచించారు. నిర్ణీణ సమయం ముగిసిన తరువాత లలితాబాగ్లో అక్బరుద్దీన్ ఒవైసీ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రచారం నిలిపివేయాలని పోలీసులు సూచించారు. కానీ సంతోష్ నగర్ సీఐ శివ చంద్రపై అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ మిమ్మల్ని పరుగులు పెట్టించాలా, నాలో ఇంకా సత్తా ఉందంటూ వేలెత్తి చూపిస్తూ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. దాంతో పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటి పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ లలితాబాగ్లో మంగళవారం రాత్రి ప్రచారం చేశారు. అయితే రాత్రి 10 గంటలు దాటిపోయిందని ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ అక్బరుద్దీన్ కు సూచించారు. పోలీసులు చెప్పిన మాటతో అక్బరుద్దీన్ ఆవేశానికి లోనయ్యారు. నన్నే ఆపుతావా, కత్తులు దిగాయి, బుల్లెట్లు దిగాయని నాలో సత్తా తగ్గింది అనుకుంటున్నావా అంటూ పోలీసులపై మండిపడ్డారు. కనుసైగ చేస్తే చాలు పోలీసులను ఇక్కడి నుంచి పరిగెత్తిస్తామంటూ సంతోష్ నగర్ సీఐకి అక్బరుద్దీన్ వార్నింగ్ ఇచ్చారు. సమయం మించిపోయిందని పోలీసులు వారిస్తున్నా.. తన దగ్గర సైతం వాచీ ఉందని, ఇంకా 5 నిమిషాలు ప్రచారం చేసుకునే టైం ఉందని అక్బరుద్దీన్ అన్నారు. తనను ఆపడం ఎవరివల్ల కాదని, ఈ 5 నిమిషాలు కచ్చితంగా ప్రచారం చేస్తానంటూ సీఐతో వాగ్వాదానికి దిగారు. గతంలో ఉన్న ఆవేశం, సత్తా ఇంకా తనలో ఉందని, మిమ్మల్ని పరుగులు పెట్టించమంటావా అంటూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. మంగళవారం రాత్రి పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తూ వారి విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటివి చేయడంతో పలు సెక్షన్ల కింద ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# తెలంగాణలో రాబోయేది బిఎస్పీ సర్కారే

## ఆర్ఎస్పీ కాబోయే సీఎం, వట్టే జానయ్య గెలుపు ఖాయం.. జాతీయ అధ్యక్షురాలు మాయావతి

**జయభేరి, సూర్యాపేట :**




తెలంగాణలో రాబోయేది బిఎస్పీ సర్కారేనని బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఎస్పి అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం సూర్యాపేట లోని గాంధీ నగర్ లో జరిగిన భహిరంగ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో కాంగ్రెసు, బీజేపీ, బి.ఆర్.యస్ పార్టీలు సంపన్న వర్గాల కోసం పనిచేస్తున్నాయని కానీ బిఎస్పి మాత్రం బహుజన వర్గాల కోసం ప్రజల విరాళాలతో నడుపబడుతున్న ఏకైక పార్టీ అని పేర్కొన్నారు.సబ్బండవర్గాలకు అండగా ఉండేది బీఎస్పీ పార్టీనే అని ఈ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవని.. భ్రష్టాచార్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు క్షిణించాయని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ మాదిరి తెలంగాణలో కూడా బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని మాయావతి కోరారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వకుండా అవమానించిందని బీఎస్పీ అధినేత్రి మాయావతి అన్నారు.అనంతరం విపి సింగ్ పాలనలో మెడలు వంచి పోరాటం చేసి కాంగ్రెసు వ్యతిరేకించిన అంబెద్కర్ కు భారత రత్న సాదించినామని స్పష్టం చేశారు. కాగా రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించినా.. వాటిని అమలు చేయట్లేదని విమర్శించారు. మహిళా కోటాలో ఎస్సీ, ఎస్టీ కోటా ఉండాలని.. మొదటి నుంచి బీఎస్పీ ఈ విషయం చెప్తోందన్నారు.ప్రధానంగా అంబేడ్కర్, కాన్షీరామ్ కలలను మనం సాకారం చేయాలని గుర్తు చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ఐపీఎస్ను వదిలి.. ప్రజల సేవ కోసం వచ్చారని తెలిపారు. పార్టీని గెలిపించి ఆయనను ముఖ్యమంత్రిని చేయాలని సూచించారు. బీఎస్పీని దక్షిణాదిలోనూ విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు వినూత్న తీర్పు ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు.తమ పార్టీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై జరిగిన దాడి సంపన్న వర్గాలైన బి.ఆర్.యస్, కాంగ్రెసులు జరిపించిన దాడులని మండిపడ్డారు. జానయ్య బహుజన జండాను ఎత్తుకోవటం ఆహ్వానించ దగినదని అభినందించారు.



**బిఎస్పి అధిక స్థానాల్లో గెలవబోతుంది.. ఆర్.యస్ ప్రవీణ్ కుమార్...**

ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ గతంలో కంటే ఎక్కువ స్థానాలను గెలవబోతోందని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. జానయ్య ఏర్పాటు చేసిన సభను విఫలం చేయడానికి మంత్రి, పోలీసులు ప్రయత్నాలు చేసిన ప్రజలు భారీగా తరలివచ్చారని కొనియాడారు. బిసి వాదం ఎత్తుకున్నందుకు జానయ్య పై మంత్రి జగదీష్‌రెడ్డి 70కి పైగా కేసులు పెట్టించారని విమర్శించారు. అయినా ప్రజల మద్దతు ఉన్న జానయ్య గెలుపు ను ఆపడం మంత్రి తరం కాదని అన్నారు. అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ.. చావు నోట్లో కి వెళ్లి ప్రజల ఆశీర్వాదం తో తిరిగి వచ్చానని చెప్పారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అగ్ర వర్ణాల అభ్యర్థులపై తన గెలుపు ఖాయమని పేర్కొన్నారు. మంత్రి ఎన్ని రకాలు గా ఇబ్బందులు పెట్టిన తగ్గేదె లేదని స్పష్టం చేశారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రత, పోలీసు బందోబస్తు పై అధికారుల సమావేశం

జయభేరి, సూర్యాపేట :

ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని వివరించిన జిల్లా ఎస్పి. అసెంబ్లీ ఎన్నికల్లో పోలీసు బందోబస్తు, యాక్షన్ ప్లాన్ పై ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎన్నికల జనరల్, పోలీస్ పరశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి, కలక్టర్ S.వెంకట్రావు ఐఏఎస్, జిల్లా ఎస్పి బి.కె రాహుల్ హెగ్డే ఐపిఎస్ సమావేశం నిర్వహించారు. హాజరైన పోలీసు పరశీలకులు DIG ఫర్హత్ అబ్బాస్ IPS, కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గాల జనరల్ పరశీలకులు కౌశికన్ ఐఏఎస్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల జనరల్ పరశీలకులు బాలకుషన్ ముండా ఐఏఎస్. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు.

ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే IPS మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఏర్పాటు చేసినాము, EVM స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎన్నిక నియమ నిభందనల ప్రకారం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం, అన్ని రాజకీయ పార్టీల అధ్వర్యంలో EVM స్ట్రాంగ్ రూమ్ ల భద్రత ను పరిశీలించాం అని తెలిపినారు. సిబ్బందిని కేటాయింపు యాక్షన్ ప్లాన్ ను అబ్జర్వర్స్ కు ఎస్పీ గారు వివరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా ఉంచాం, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా పని చేస్తున్నారు అని తెలిపినారు. బార్డర్ చెక్ పోస్ట్ ల ఏర్పాటు, ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, ప్రాలోబాలు అడ్డుకోవడం, నగదు, మద్యం, విలువైన ఆభరణాలు సీజ్ చేయడం లాంటివి కట్టుదిట్టంగా చేస్తున్నాము.



ఎన్నికల విధుల నిర్వహణ పై పోలీసు సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. సమన్వయ లోపం రాకుండా పోలింగ్ రోజు విధుల్లో ఉండే సిబ్బందికి సంభందించి మార్గాల వారీగా సిబ్బంది అందరినీ సమన్వయ చేశాం. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల విధులు నిర్వహిస్తాం. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు, EVM స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఆర్మ్డ్ సిబ్బంది విధుల్లో ఉంటారు అని ఎస్పీ తెలిపినారు.

అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలక్టర్ శ్రీ.S.వెంకట్రావు IAS మాట్లాడుతూ.. ఎన్నికల సామగ్రికి, ఎన్నికల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి రక్షణ కల్పించాలని, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత, కౌంటింగ్ కేంద్రాల భద్రత అపక్కగా ఉండాలని నిబంధనల ప్రకారం ఆర్మ్డ్ సిబ్బందిని కేటాయించాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల ప్రాంతాల్లో భద్రత సిబ్బంది కేటాయింపు, విధుల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది మధ్య సమన్వయం చాలా ముఖ్యం అని ఎన్నికల పరశీలకులు సలహాలు సూచనలు అందించారు. ప్రజల నుండి వచ్చే పిర్యాదులపై, స్థానికంగా ఏవైనా సంఘటనలు జరుగుతే త్వరగా స్పందించేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అబ్జర్వర్స్ కోరినారు.

# మ్మెల్యే గా గెలవగానే 2 కోట్లతో అందమైన వైశ్య భవన్ నిర్మిస్తాను

- మెయిన్ రోడ్డు బాధితులకు నష్టపరిహారం నా బాధ్యత
- చెత్త పన్ను, Trade Tax రద్దు చేపిస్తాను
- పట్టణం లోని ప్రధాన కూడళ్లలో మీలా సత్యనారాయణ, మొరిశెట్టి సత్యనారాయణ ల విగ్రహాలు ఏర్పాటు చేస్తాను
- నా ఇంటికి ఆర్యవైశ్యులు నిత్యం వచ్చేవారు
- నా ఇల్లు వైట్ హౌజ్ ని వైశ్య భవన్ అని పిలిచేవారు



జయభేరి, సూర్యాపేట :

స్వర్గీయ మీలా సత్యనారాయణ ని రెండు సార్లు మున్సిపల్ చైర్మన్ గా నిలబెట్టి మద్దతు ఇచ్చి గెలిపించాను. ఆర్యవైశ్యులకు తుంగతుర్తి, సూర్యాపేట, యాదగిరి గుట్ట లో కూడ దేవాలయ చైర్మన్ లు, డైరెక్టర్ ల పదవులు ఇచ్చాను, రేపాల శ్రీనివాస్ కు మిర్యాలగూడ mla టికెట్ ఇప్పించాను. కౌన్సిలర్ గా గెలిచిన కక్కిరేణి శ్రీనివాస్ ను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా నియమించి పట్టణం లో ఆర్య వైశ్యుల మనో భావాలను, ఆత్మ గౌరవాన్ని కాపాడాను. నేను రాజకీయాలలోకి ప్రజా సేవ చేయడానికి వచ్చాను. ఎవరి దగ్గర ఏనాడు డబ్బు తీసుకోలేదు. ఆర్యవైశ్యులలో 10% మంది సంపన్నులు వుంటె 90% మంది నిరుపేదలు వున్నారు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాను.... ఇండ్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తాను. నేను ఏనాడు రౌడియిజం చేయలేదు, ఎవ్వరిని బెదిరించలేదు.

నేను mla, మంత్రి కాక ముందు నా ఆస్తులు ఎంత నేడు ఎంత, ఈ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మంత్రి కాక ముందు అతని ఆస్తులు ఎంత, మంత్రి అయిన తర్వాత ఆయన ఆస్తులు ఎంత అని చర్చిద్దామా అని మంత్రి కి సవాల్ విసిరిన దామన్న మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి. ఆర్య వైశ్యులు తనపై ఎల్లప్పుడూ ప్రేమాభిమానాలు చూపించేవారని, వారితో తనకు విడదీయరాని అనుబంధం వుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.

సూర్యాపేట రవి మహల్ ఎసి ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అధ్యక్షతన కన్నులపండువగా జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో 800 మంది ఆర్య వైశ్య సోదరులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట లోని తన ఇంటికి నిత్యం ఆర్యవైశ్యులు వచ్చేవారని, వారితో తన ఇల్లు సందడిగా వుండేదని అన్నారు. తన ఇంటిని వైట్ హౌస్ అని కాకుండా వైశ్య భవన్ అని పిలిచేవారని ఆయన అన్నారు.

ఆర్యవైశ్యులలో 10% మంది మాత్రమే సంపన్నులు వున్నారని, 90% మంది పేదవారే వున్నారని ఆయన అన్నారు. ఆర్యవైశ్య పేదలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఇంటి జాగా ఇచ్చి ఐదు లక్షల రూపాయల సహాయం చేస్తామని, పెన్షన్ లు ఇప్పిస్తానని చెప్పారు. తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా వున్నప్పుడు ఆర్యవైశ్యులకు దేవాలయాల కమిటీ చైర్మన్ పదవులు, డైరెక్టర్ ల పదవులు సూర్యాపేట, తుంగతుర్తి, యాదగిరి గుట్ట వంటి దేవాలయాలలో ఇచ్చానని చెప్పారు. సూర్యాపేట లో రాచర్ల కాంతారావు గారు మరణించిన తరువాత మీలా సత్యనారాయణ గారిని మున్సిపల్ చైర్మన్ ఎన్నికలకు ఒప్పించి, ఆనాడు ప్రాణాలకు తెగించి వారిని గెలిపించానని చెప్పారు. సూర్యాపేట కు దోసపాడు నుండి క్రష్ణ జలాలు, నిరుపేదలకు ఐదువేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. తాను డబ్బు సంపాదన కోసం రాజకీయాలలోకి రాలేదని, ఏనాడు ఎవ్వరిని బెదిరించలేదని, రౌడీయిజమ్ చేయలేదని అన్నారు.

తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మెయిన్ రోడ్ భాధితులకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఆర్యవైశ్యులు తనకు మద్దతు ఇచ్చి చేతి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని మనవి చేశారు. ఈ సమావేశంలో 800 మంది ఆర్యవైశ్య సోదరులు, మహిళలు పాల్గొన్నారు.







## సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

### - సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్

జయభేరి, హైదరాబాద్ :

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.

సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ మాట్లాడుతూ.. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటి చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సి విజల్ యాప్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 100% , గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలో 60% వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, యం సి సి నోడల్ ఆఫీసర్, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి సూర్యాపేట చే జారీ చేయనైనది.



## ఆటోయూనియన్లను ఆపిన దొర

నీ రాజకీయఅహంకారానికి.. అధికార రాజకీయ కుట్రలకు..

జయభేరి, సూర్యాపేట :

బహుజన బిడ్డ రాజ్యాధికార సభకు వస్తున్నటువంటి.... బెహన్ మాయావతి సూర్యాపేటకు విచ్చేయుచున్న సందర్భంగా.... బహుజన లమైన మనం మన కార్యక్రమానికి మనల్ని రానీయకుండా అధికార పార్టీ నాయకులు మరొకసారి వారి అహంకారపూరిత రాజకీయ కుట్రలను మనపై ప్రయోగించిండు. సూర్యపేట నియోజకవర్గ బహుజన బిడ్డలారా.. ఒక్కసారి ఆలోచించండి. 99 శాతమున్న మనం.. 1శాతము ఉన్న అగ్రవర్ణాల చేతుల్లో బందీ అవుదామా.. అధికార పక్షమా.. నువ్వు ఎన్ని అడ్డంకులు వేసిన.. మా బహుజనవాదం ముందు నీ అడ్డంకులు పటాపంచలుఆయన దోరా.. ఈగా రాసి పెట్టుకో.. 3న మా బహుజన బిడ్డచరిత్ర సృష్టించబోతున్నాడు.







జయభేరి
సినిమా



# నయన్ బర్త్‌డే స్పెషల్..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటీమణుల్లో టాప్ ప్లేస్‌లో ఉంటుంది నయనతార. గ్లామరస్ పాత్రలు చేస్తూ.. మరోవైపు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటిస్తూ లేడీ సూపర్ స్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది. తాజాగా 'జవాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇక నేడు నయనతార పుట్టినరోజు. 1984 నవంబర్ 18న ముంబైలో పుట్టిన ఈ ముద్దుగుమ్మ.. నేటితో 38 ఏళ్లు పూర్తిచేసుకుని 39లోకి అడుగుపెట్టింది. కాగా.. నయన్ బర్త్‌డే సందర్భంగా పలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉంటే.. నయన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఆర్.మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అయితే బర్త్‌డే కానుకగా ఈ సినిమా నుంచి నయన్ కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నయనతార ట్రెడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఇక వై నాట్ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్రన్, శశికాంత్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ముగ్గురి జీవితాలు క్రికెట్‌తో ఎలా ముడిపడ్డాయానేది ఈ సినిమా స్టోరీ అని మేకర్స్ వెల్లడించారు.




# మృణాళ్‌ఠాకూర్ వీడియోలకు నెటిజన్లు ఫిదా

ఇప్పుడు ఇండస్ట్రీతోపాటు నెటిజన్లు, మూవీ లవర్స్ అంతా జపం చేస్తున్న పేరేదైనా ఉందా..? అంటే ఠక్కున చెప్పే పేరు మృణాళ్‌ఠాకూర్. లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకున్న ఈ మరాఠీ భామ సీతారామం చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఈ చిత్రంలో మృణాళ్ ఠాకూర్ పోషించిన సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్ర ప్రేక్షకులకు చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. సోషల్ మీడియాలో వన్ ఆఫ్ ది లీడింగ్ క్వీన్‌గా మారిన ఈ బ్యూటీకి సంబంధించి ఏదైనా పోస్ట్ వచ్చిందంటే ఖచ్చితంగా వైరల్ అవ్వాల్సిందే. తాజాగా మృణాళ్‌ఠాకూర్ పలు ఈవెంట్స్‌కు సంబంధించిన బీటీఎస్ వీడియో ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, మెస్మరైజింగ్ డ్యాన్స్‌తో సాగుతున్న ఈ వీడియో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తోంది. ఇటీవలే **Aankh Micholi** ప్రమోషన్స్‌లో భాగంగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ **Aankh Micholi**లో హీరోయిన్‌గా నటిస్తోంది. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదల కానుంది. హిందీలో మరో రెండు సినిమాలు చేస్తోంది మృణాళ్ ఠాకూర్. తెలుగులో నానితో కలిసి హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ నటిస్తోన్న ఫ్యామిలీ స్టార్‌లో ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తోంది.



# అమ్మకు చెప్పి వెక్కివెక్కి ఏడ్చాను

సినిమా ప్రమోషన్‌లో భాగంగా అప్పుడప్పుడు ఇంటర్వ్యూలు ఇవ్వడం కథానాయికలకు పరిపాటే. ఆ సందర్భాల్లో మీడియా నుంచి ఎదురయ్యే ప్రశ్నలు ఒక్కోసారి ఇరకాటంలో పడేస్తుంటాయి. కొందరు హీరోయిన్లు తెలివిగా సమాధానాలిచ్చేసి తప్పించుకుంటూవుంటారు, కొందరు హీరోయిన్లు మాత్రం సూటిగా సమాధానాలిచ్చేస్తుంటారు. పాయల్ రాజ్‌పుత్ రెండో టైపు. రీసెంట్‌గా తన సినిమా ప్రమోషన్లో భాగం ఆమెకు మీడియా నుంచి అనూహ్యమైన ప్రశ్న ఎదురైంది. చదువుకునే రోజుల్లో కానీ, చిత్ర పరిశ్రమలోకానీ మీకు క్రష్ ఎవరైనా ఉన్నారా? అనేది ప్రశ్న. దీనికి పాయల్ తడుముకోకుండా సమాధానమిచ్చేసింది. 'స్కూల్ డేస్‌లో ఓ అబ్బాయిని ఇష్టపడ్డాను. తను కనిపిస్తే చాలు గుండెల్లో బరువుగా ఉండేది. తెలీని బాధ. ఓసారి నేరుగా ప్రపోజ్ చేశాను. తను నిర్మొహమాటంగా రిజెక్ట్ చేశాడు. అప్పుడు నా బాధ వర్ణనాతీతం. తిండి కూడా సహించేదికాదు. అమ్మకు చెప్పి వెక్కివెక్కి ఏడ్చాను. ఆ బాధతోనే ఎగ్జామ్‌లో కూడా ఫెయిల్ అయ్యాను' అంటూ చెప్పుకొచ్చింది పాయల్.



# రెండువారాల్లో ఇంత మార్పా?

సారా ఆలీఖాన్.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్‌ని దక్కించుకున్న క్రేజీ హీరోయిన్. సారా ఈ మధ్య ఓ భిన్నమైన ఫొటోను తన ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఆ ఫోటో తనదే. యోగా మ్యాట్‌పై కూర్చుని బెల్లీ ఫ్యాట్‌ని చూపిస్తూ తాను దిగిన ఫొటో అది. ఆ ఫోటోని షేర్ చేసి, 'నిజంగా ఈ విషయంలో నేను చాలా ఇబ్బంది పడుతున్నాను. రీసెంట్ ఈవెంట్స్‌లో నా శరీర బరువు నన్ను చాలా ఇబ్బందులకు గురిచేసింది. ముఖ్యంగా నా బెల్లీ ఫ్యాట్. అది నాకు పెద్ద మైనస్. అందుకే దానిపై యుద్ధం ప్రకటించా' అంటూ వెంటనే మరో ఫొటో షేర్ చేసింది. తను బెల్లీ ఫ్యాట్‌ని కరిగించి స్లిమ్ అయిన ఫొటో అది. రెండు వారాల్లో ఇంత మార్పా? అంటూ నెటిజన్స్ ఆ ఫొటోలు చూసి షాక్‌కి గురవుతున్నారు. ఏది ఏమైనా సారా నేటి యువతరంలో గొప్ప స్ఫూర్తినే నింపింది.

# 'విశ్వంభర'లో సునీల్?

'పుష్ప' చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో మెప్పించారు సునీల్. ఆ సినిమా తర్వాత తన పంథా మార్చుకొని విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'జపాన్' చిత్రంలో కూడా సునీల్ సరికొత్త క్యారెక్టర్‌లో కనిపించారు. తాజా సమాచారం ప్రకారం అగ్ర హీరో చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర'లో (టైటిల్ పరిశీలనలో ఉంది) సునీల్ కీలకమైన పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. చిరంజీవి నటించిన ఇంద్ర, స్టాలిన్, అందరివాడు, జై చిరంజీవా, గాడ్ ఫాదర్ వంటి చిత్రాల్లో సునీల్ కీలకమైన పాత్రల్లో నటించి మెప్పించిన విషయం తెలిసిందే. ఈ సెంటిమెంట్ దృష్ట్యా 'విశ్వంభర' చిత్రంలో కూడా సునీల్ కోసం దర్శకుడు వశిష్ట మంచి పాత్రను డిజైన్ చేశారని చెబుతున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో తెరకెక్కబోతున్న 'విశ్వంభర' రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 25 నుంచి హైదరాబాద్‌లో మొదలుకానుంది. యూవీ క్రియేషన్స్ సంస్థ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com